
బూర్గంపహాడ్: నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ప్రచారం చేస్తున్న నాయకులు


రామానుజవరం పంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# సీఎం కేసీఆర్‌పై రాహుల్‌గాంధీవి పస లేని విమర్శలు

## బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

మణుగూరు టౌన్, నవంబర్ 17: 'తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి అభివృద్ధికి పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌పై పస లేని విమర్శలు చేసేందుకే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఢిల్లీ నుంచి మణుగూరుకు వచ్చారా..?' అని, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక అభ్యర్థి రేగా కాంతారావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై మణుగూరులో శుక్రవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసేందుకే ఆయన అక్కడి నుంచి ఇక్కడి వరకూ వచ్చినట్లుందని ఎద్దేవా చేశారు. 'నాపై కాంగ్రెస్ అభ్యర్థి అవినీతి ఆరోపణలు చేశారు. వాటిని ఆయన నిరూపించాలి' అని డిమాండ్ చేశారు. ''కాంగ్రెస్ పినపాక అభ్యర్థి.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తన ఇంటి ముందు రోడ్డు కూడా వేయించుకోలేని అసమర్థుడు. కమీషన్లకు కక్కుర్తిపడి అభివృద్ధి పనులను అడ్డుకున్న నీచుడు. ఆటువంటి వ్యక్తి.. ఇప్పుడు నాపై ఆరోపణలు చేస్తున్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారు' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, వారు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### రేగా కాంతారావు గెలుపునకు జోరుగా ప్రచారం

బూర్గంపహాడ్, నవంబర్ 17: రేగా కాంతారావు గెలుపునకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు మండలంలో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర గ్రామాల్లో కామిరెడ్డి శ్రీలత, అన్వర్‌పాషా, కైపు ఖగేందర్‌రెడ్డి, మేడం రామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, కామిరెడ్డి సంజీవరెడ్డి, సతీష్, పెద్ద వీర్రాజు, చిన్నపరెడ్డి, బాలనాగిరెడ్డి, శెనగ అప్పారావు, నర్సింహారావు, జమాల్, పల్లంటి ప్రసాద్, మేడగం శ్రీనివాసరెడ్డి, బిజ్జం శ్రీనివాసరెడ్డి ప్రచారం చేశారు.

మణుగూరు టౌన్, నవంబర్ 17: బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు-నాయకులు మండలంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రామానుజవరం పంచాయతీ, పట్టణంలోని మటన్ మార్కెట్ ఏరియాలో నాయకులు ముత్యం బాబు, వట్టం రాంబాబు, తడికమళ్ల ప్రభుదాస్, ధరావత్ రమ, అక్కి నర్సింహారావు, మండారి సతీష్, పుల్లయ్య, బోళ్ల బాబూరావు ప్రచారం నిర్వహించారు.

పినపాక, నవంబర్ 17: మండలంలోని సీతంపేట ఎస్సీ కాలనీలో నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. కొండేరు రాము, పూస సంతోష్, దుర్గారావు, వెంకటనారాయణ, భిక్షం పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 17: పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరం ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. రేగా కాంతారావును గెలిపించాలని వ్యాపారులను కోరారు. గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కొనకంచి శ్రీను, సానికొమ్ము శంకర్‌రెడ్డి, బెజ్జంకి కనకాచారి, బాలి శ్రీహరి, గుల్ మహ్మద్, తిరుపతి ఏసోబు, పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి పాల్గొన్నారు.


బూర్గంపహాడ్: మోరంపల్లిబంజర సంతలో ప్రచారం


మణుగూరు టౌన్: మటన్ మార్కెట్‌లో ప్రచారం


పినపాక: సీతంపేట ఎస్సీ కాలనీలో ప్రచారం

# బీఆర్‌ఎస్ గెలుపుతోనే ఆత్మ గౌరవం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

అశ్వారావుపేట, నవంబర్ 17 : మున్నూరు కాపులకు తగిన గుర్తింపునిచ్చిన బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి జాతి ఆత్మ గౌరవాన్ని నిలుపుకుందామని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక పామాయిల్ తోటలో శుక్రవారం ఆయన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఇరవై ఏళ్ల వెనక్కి చూసుకుంటే మున్నూరుకాపులకు లభించిన ప్రాధాన్యత ఏంటని, కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎటువంటి గుర్తింపు వచ్చిందో బేరీజు వేసుకోవాలన్నారు. జాతి కోసం తాను పడిన కష్టాన్ని గుర్తించిన కేసీఆర్ మహోన్నతమైన రాజ్యసభకు ఎంపీగా పంపించారని గుర్తు చేశారు. 2014కు ముందు మున్నూరుకాపులను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయి తప్ప సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఈ ఎన్నికల్లోనూ మున్నూరుకాపులకు కాంగ్రెస్ కేవలం 3 టిక్కెట్లు మాత్రమే ఇచ్చిందని, అటువంటి పార్టీని బొందపెట్టాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను పక్కన పెట్టిన బీజేపీ ఇప్పుడు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతుందని మండిపడ్డారు. అందుకే బీఆర్‌ఎస్ అభ్యర్థుల్లో సీఎం కేసీఆర్‌ను చూసుకుని ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మున్నూరు కాపుల్లోనూ రాజకీయ చైతన్యం చాలా వచ్చిందని, ఇప్పటికే 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధించుకున్నామని, బీసీ రిజర్వేషన్ కోసం సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని, హ్యాట్రిక్ విజయం తర్వాత బీసీ రిజర్వేషన్లను కూడా సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సమస్యలన్నీ తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కార బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఫంక్షన్ హాల్ కోసం 2 ఎకరాల ప్రభుత్వ భూమిని చూసుకుంటే మంజూరు చేయిస్తానని, అలాగే భవన నిర్మాణానికి ఎంపీ ల్యాండ్స్ నుంచి రూ.50 లక్షలు కేటాయిస్తానని ప్రకటించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, కొత్తగూడెం కౌన్సిలర్ శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, చిన్నంశెట్టి వెంకట నరసింహాం, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల బాధ్యులు పాల్గొన్నారు.


మున్నూరు కాపులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు

## బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా పల్లె నిద్ర



ఆళ్లపల్లి, నవంబర్ 17: పినపాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ఆళ్లపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. రాత్రి వరకూ ప్రచారం సాగించి శనివారం ప్రచారం కోసం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ కార్యకర్త ఇంట్లో పల్లె నిద్ర చేశారు.

## 'రాజ్యాంగ నిర్మాతపై రాహుల్‌కు చిన్నచూపు'

మణుగూరు టౌన్, నవంబర్ 17: కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీకి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పట్ల చిన్నచూపు తగదని బీఆర్‌ఎస్ నాయకులు వట్టం రాంబాబు అన్నారు. ఆయన శుక్రవారం 'నమస్తే'తో మాట్లాడుతూ.. అంబేద్కర్ సెంటర్‌లో ప్రజలతో మాట్లాడిన రాహుల్‌గాంధీ.. అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయలేదని అన్నారు. దీనిని ప్రజలంతా గమనించాలన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆళ్ళపల్లి, నవంబర్ 17: ఆళ్ళపల్లి మండలంలో శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్‌జైన్ పర్యటించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

బూర్గంపహాడ్/సారపాక, నవంబర్ 17: ప్రభుత్వం సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటను విక్రయించి, మద్దతు ధర పొందాలని మణుగూరు ఏడీఏ తాతారావు కోరారు. మండలంలోని సంజీవరెడ్డిపాలెం, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర, సోంపల్లి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, ఇరవెండి, కృష్ణసాగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పంటను ఆరబెట్టుకుని ఎఫ్ఏ క్యూ ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించినట్లయితే ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. అధికారులు అనిల్, ప్రసాద్, వైష్ణవి, పవన్, బీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం

మణుగూరు టౌన్, నవంబర్ 17: సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా టీబీజీకేఎస్ పనిచేస్తున్నదని మణుగూరు ఏరియా ఉపాధ్యక్షుడు వూకంటి ప్రభాకర్ రావు అన్నారు. ఆయన శుక్రవారం ఏరియాలోని ఓసీ-2 గని కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు అబ్దుల్ రవూఫ్, ఇంతియాజ్ పాషా, విద్యాసాగర్, గొప్ప సుధాకర్, బీరయ్య, అనూష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.